## గౌరవనీయులైన ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్
## మరియు
## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ. ఎ. అభిషేక్ రెడ్డి

## ఎఫ్.సి.ఎ.నెం.16/2009 లోని ఐ.ఎ.నెం.లు.2,3 మరియు 4/2019మరియు
## ఎఫ్.సి.ఎ.నెం.345/2013 లోని ఐ.ఎ.నెం.2/2019

ఉమ్మడి తీర్పు :(గౌరవనీయులైన ప్రధాన న్యాయమూర్తి: శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ ద్వారా)

కుటుంబ న్యాయస్థానం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ వద్ద, హైదరాబాద్ వారిచే 12-11-2008వ తారీఖున జారీ చేయబడిన తీర్పు మరియు డిక్రీ ద్వారా గౌరవనీయ కుటుంబ న్యాయస్థానం, అప్పీలుదారుచే దాఖలు చేయబడిన విడాకులు పిటిషన్ ను కొట్టి వేయడం వలన బాధపడి, అప్పీలుదారు ఎఫ్.సి.ఎ.నెం.16/2009ను దాఖలు చెయ్యడం ద్వారా ఈ న్యాయస్థానము అశ్రయించేను.

న్యాయమూర్తి , అదనపు కుటుంబ న్యాయస్థానము, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ వద్ద, హైదరాబాద్ వారిచే 04-10-2012వ తారీఖున జారీ చేయబడిన ఉత్తర్వు ద్వారా గౌరవనీయ కుటుంబ న్యాయస్థానం, అప్పీలుదారుచే హిందూ వివాహ మరియు సంరక్షక చట్టం యొక్క సెక్షన్ 6 కింద పిల్లల యొక్క అధీనత కోరుతూ దాఖలు చేయబడిన పిటిషన్ ను కొట్టివేయడం వలన వ్యధచెంది,అప్పీలుదారు ఎఫ్.సి.ఎ.నెం.345/2013ను దాఖలు చేయడం ద్వారా ఈ న్యాయస్థానమును ఆశ్రయించేను.

అయినప్పటికీ, ప్రస్తుత అప్పీల్స్ విచారణ జరుగుచున్నప్పుడు, ఇరు పక్షాలు ఒక రాజీకి వచ్చారు.రెండు అప్పీల్స్ లోను, రాజీ నిబంధనలను ఐ.ఎ.నెం.2/2019 ద్వారా కక్షిదారులు సమర్పించారు.

అప్పీలుదారు శ్రీ.కె.నరేష్ కుమార్, మరియు ప్రతివాది శ్రీమతి కె.గౌరి లక్ష్మి, ఇద్దరు ఈ న్యాయస్థానం ముందు హాజరయ్యారు.కక్షిదారులు వారి ఆధార్ కార్డులను వారి యొక్క గుర్తింపును నిరూపించుకోవడానికి సమర్పించారు మరియు వారి సంబంధిత న్యాయవాదులచే వారు గుర్తింపబడినారు.

పరస్పర సమ్మతి ఆధారంగా ఒకరికొకరు విడాకులు తీసుకోవాలని ఇరు పక్షాలు ఒక అవగాహనకు వచ్చారు .వారు ఏకీకృత అవగాహనతో రాజీకి వచ్చారు.రాజీ యొక్క ప్రతిని ఐ.ఎ.నెం.2/2019తో పాటు రెండు అప్పీల్స్ లో సమర్పించారు. అదే రికార్డులోకి తీసుకోబడుతుంది.

రాజీ యొక్క నిబంధనలు మరియు షరతులు ఈ క్రింది విధముగా ఉన్నాయి :-

ఎ) వివాహం రద్దు కావచ్చును మరియు రాజీ నిబంధనల ప్రకారం విడాకుల డిక్రీని మంజూరు చేయవచ్చునని ఇరు పక్షాలు అంగీకరించాయి.

బి) శాశ్వత భరణం మరియు మా మధ్య ఉన్న విభేదాల యొక్క తుది పరిష్కారంగా ప్రతివాదికి మరియు కె. శివ అనే పేరుతో ఉన్న శిశువుకు రూ.6,00,000/-లు (ఆరు లక్షలు రూపాయలు మాత్రమే) చెల్లించుటకు అప్పీలుదారు అంగీకరించాడు.

సి) ఎఫ్.సి.ఎ.నెం.16/2019లో గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానముచే విడాకులు మంజూరు చేయబడే తారీఖున అప్పీలుదారు ప్రతివాదికి రూ.3,00,000/-లు ( మూడు లక్షల రూపాయలు మాత్రమే) చెల్లించుటకు బాధ్యత వహించుననియు మరియు ప్రతివాది అందుకు సమ్మతించేను.

తదనుగుణంగా, నెం.338849 మరియు తారీఖు:16-09-2021తో యూకో బ్యాంక్ పేర మొత్తం రూ.3,00,000/-లు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) గల ఒక డిడిని సమర్పించబడినది.

డి) అప్పీలుదారు చేత దాఖలు చేయబడిన డి.వి.సి. అప్పీల్ నెం. 157/2019, ఏదైతే గౌరవనీయ IX అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్ వారి వద్ద పెండింగులో ఉన్నదో, అది జరిగిన తారీఖున మిగిలిన మొత్తం రూ.3,00,000/-లు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) ప్రతివాది చెల్లించుటకు బాధ్యత వహించుననియు మరియు ప్రతివాదిచే అట్టి రాజీ

అంగీకరించబడిన యెడల, రూ.3,00,000/-లు చెల్లించుటకు అప్పీలుదారు అంగీకరించెను.

తదనుగుణంగా, నెం.338850 మరియు తారీఖు: 16-09-2019తో యూకో బ్యాంక్ పేరు మీద మొత్తం రూ.3,00,000/-లు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) గల ఒక డిడి సమర్పించబడినది.

ఇ) హైదరాబాద్ వద్ద గల ఉన్నత న్యాయస్థానము ముందు నా చేత దాఖలు చేయబడిన అన్ని అప్పీల్స్ మరియు క్రిమినల్ రివిజన్ లో నిర్వహణ కోసం కేసులను ఉపసంహరించుకోవడానికి అప్పీలుదారు బాధ్యత వహించుననియు మరియు అప్పీల్స్ యొక్క పరిష్కారంలో సహకరించుటకు బాధ్యత వహిస్తారు.

ఎఫ్) నిర్వహణ కోసం లేక ఏ ఇతర వైవాహిక హక్కు ప్రతిపాదనల కోసం ఒకరికి వ్యతిరేకంగా మరొకరుభవిషత్తులో ఏ రకమైన సివిల్ లేక క్రిమినల్ కేసులు దాఖలు చేయమని అప్పీలుదారు మరియు ప్రతివాది బాధ్యత వహిస్తారు.

జి) ఆమె కొరకు గానీ మరియు ఆమె శిశువు కొరకు ఎటువంటి హక్కు ప్రతిపాదనలు చేయననియు, మరియు తన కొరకు గానీ మరియు కె.శివ పేరుతో గల బిడ్డ కొరకు గాని వేరే ఇతర ప్రతివాదనలు గాని/ అప్పీలుదారు ఆస్తులలో హక్కును గానీ, భవిష్యత్తులో కోరనని ప్రతివాది బాధ్యత వహించును.

హెచ్) మాస్టర్ కె. శివ ప్రతివాది అదుపులో ఉంటాడు గావున కె.శివ పేరు గల పిల్లవాని యొక్క సంక్షేమమును చూసుకుంటానని ప్రతివాది బాధ్యత వహించెననియు.

ఐ) ఇరు పక్షాలు గానీ లేక బంధువులు గానీఒకరికి వ్యతిరేకంగా ఇంకొకరు ఏ బంధువుల ముందు నిందించుకోరు మరియు వారు ఒకరి జీవితంలో ఇంకొకరు జోక్యం చేసుకోరు.రాజీ నిబంధనలలో పేర్కొన్న మొత్తం అప్పీలుదారు నుంచి తీసుకున్నానని శ్రీమతి. కె. గౌరి లక్ష్మీ అంగీకరించారు.

ఎఫ్.సి.ఏ.నెం.16/2009లో హిందూ వివాహ చట్టం యొక్క సెక్షన్ 13-బి కింద ఐ.ఏ.నెం.3/2019 ద్వారా కక్షిదారులు ఒక దరఖాస్తును చేసిరి, మరియు చట్టం యొక్క సెక్షన్ 13-బికింద కావలసిన ఆరు నెలల చట్టబద్ధమైన గడువు కాలాన్ని వర్తించకుండాచేయునట్లుగాఎఫ్.సి.ఏ.నెం.16/2019లో ఐ.ఎ.నెం.4/2019 ద్వారా ఉపశమనాన్నికోరినారు.

కక్షిదారులు సుమారుగా పదిహేను సంవత్సరాల క్రితం విడిపోయారనే వాస్తవాన్ని పరిశీలించిన/మీదట, కక్షిదారుల మధ్య సయోధ్యకు అవకాశం లేదనే వాస్తవాన్ని పరిశీలించిన మీదట, ఆరు నెలల చట్టబద్ధమైన గడువు కాలాన్ని, ఇందుమూలంగా, వర్తింపకుండా చేయడమైనది.

అందువలన, చట్టం యొక్క సెక్షన్ 13-బి కింద కక్షిదారుల మధ్య 14-05-2003 వ తారీఖున జరిగిన వివాహం రద్దు చేయబడినది.

అప్పీల్స్ తదనుగుణంగా అనుమతించబడినవి.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కూడా మూసివేయబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

రాజీ నిబంధనలను డిక్రీలో విలీనం చేయాడానికి మరియు అదే జారీ చేయుటకు రిజిస్ట్రీను నిర్దేశించడమైనది.

**రాఘవేంద్ర సింగ్ చౌహాన్, ప్రధాన న్యాయమూర్తి.**

**ఎ. అభిషేక్ రెడ్డి, న్యాయమూర్తి**

**తేదీ.13.12.2019**